RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

## ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం

కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన సిఎస్ శాంతికుమారి



2లో

## ఆందోళన కలిగిస్తున్న అత్యాచార ఘటనలు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :315 | శుక్రవారం 02 ఆగష్టు 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం



- ఉపకులాల వర్గీరణను సమర్ధించిన ధర్మాసనం
- రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి
- ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు

వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరించుకోవచ్చు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది 6:1 ఆధిక్యంతో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఈవీ చిన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పు కొట్టివేత భిన్నాభిప్రాయం వ్యక్తంచేసిన జస్టిస్ త్రివేది క్రీమీలేయర్ ఉండాలన్న నలుగురు జడ్జీలు

- మూడు దశాబ్దాల పోరాటానికి దక్కిన విజయం
- అమరులైన మాదిగ పోరాటా యోధలకు అంకితం
- ఈ తీర్పుతో న్యాయం మా వైపు ఉందని రుజువైంది
- పోరాటంలో సహకరించిన అందరికీ మా కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ,మనసాక్షి:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ది చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ,ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామని అన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచిన వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నామన్నారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు కూడా సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని చెప్పారు. వర్గీకరణ కోసం ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని

చెప్పారు. అనుకూల తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానని గుర్తుచేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పుతో

మిగతా 2లో



# త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల

- శాసనసభలో ప్రకటించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మళ్లీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్
- తెల్లరేషన్ కార్డుల జారీకి మంత్రివర్గ ఉప సంఘం
- రేషన్.. ఆరోగ్యశ్రీకి వేర్వేరు కార్డులు
- గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.437 కోట్లు
- మూసీలో నిత్యం గోదావరి నీళ్లు పారేలా చర్యలు
- మంత్రిమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు
- వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణ విషయంలో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయనుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

**హైదరాబాద్: ,మనసాక్షి:** ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణ విషయంలో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయనుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తారని వెల్లడించారు. జాబ్ క్యాలెండర్‌కు చట్టబద్ధత తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. శాసనసభ సమావేశ మందిరంలో సీఎం అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం వివరాలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పొంగులేటి మీడియాకు వివరించారు. "మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం.. ఏటా నిర్దిష్ట కాలవ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేలా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. శుక్రవారం శాసనసభ సాక్షిగా ఈ విషయాన్ని యావత్ తెలంగాణలోని తమ్ముళ్లు, చెల్లెమ్మలకు తెలియజేయనున్నాం. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన తీర్పు రాగానే ముఖ్యమంత్రి శాసనసభలో ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. ఇప్పటికే నోటిఫికేషన్లు ఇచ్చిన పోస్టులకు సంబంధించి.. ఆర్డినెన్స్ తీసుకొచ్చైనా వాటిలోనూ రిజర్వేషన్లు అమలు చేస్తాం. భూముల క్రమబద్ధీకరణ వీలైనంత త్వరగా చేపడతాం.ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పినదానిలో భాగంగా తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులను విడివిడిగా ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. విధివిధానాల ఖరారుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. నేను, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇందులో ఉన్నాం. విధి విధానాలు ఖరారు కాగానే.. అర్హులైన పేదవారికి తెల్లరేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు జారీ అవుతాయి.గత ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహకాల విషయంలో కొంతమందికే పరిమితమైంది. వారికి 600 చ.గజాల స్థలం కేటాయించాలని నిర్ణయించాం. ఈషాసింగ్, నిఖత్ జరీన్, మహ్మద్ సిరాజ్‌లకు హైదరాబాద్‌లో స్థలం ఇవ్వనున్నాం. నిఖత్ జరీన్, సిరాజ్‌లకు గ్రూప్-1 స్థాయి ఉద్యోగాలు ఇస్తాం.

ఇటీవల విధి నిర్వహణలో డీజీ రాజీవ్ రతన్ మరణించగా ఆయన కుమారుడు హరి రతన్‌కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, అలాగే అడిషనల్ డీజీ పి.మురళి చనిపోవడంతో ఆయన కుమారుడికి డిప్యూటీ తహసీల్దారు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం.

రెండు ఎమ్మెల్సీ స్థానాలకు

మిగతా 2లో

## శ్రీశైలం ప్రాజెక్టులోకి వరదప్రవాహం



**శ్రీశైలం,మనసాక్షి:** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద భారీగా పెరుగుతున్నది. గంట గంటకు వరద ఉధృతి మరింత పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టు పది గేట్లను 15 అడుగుల వరకు ఎత్తి 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. జూరాలా, సుంకేశుల జలాశయాల నుంచి డ్యామ్‌కు ఇన్‌ఎ÷-లో కొనసాగుతున్నది. శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం 3,95,162 క్యూసెక్కుల ఇన్‌ఎలో ఉండగా.. అవుట్ ఎలో 4,36,902 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884.40 అడుగులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.807 టీఎంసీలు.. ప్రస్తుతం జలాశయంలో 212.4385 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కుడి, ఎడమగట్టులోని జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. మరో వైపు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో శ్రీశైలం పరిసరాలన్నీ పర్యాటకులతో కిక్కిరిసిపోతున్నాయి. డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. దాంతో ఘాట్ రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి.

## విజయవంతంగా పేదలకు పెన్షన్ల పంపిణీ

రెండోనెలలోనూ సమర్థంగా పంపిణీ పూర్తి హర్షం వ్యక్తం చేసిన పవన్, లోకేశ్



2లో



## యువత నైపుణ్యాభివృద్ధికే స్కిల్ యూనివర్సిటీ

- యూనివర్సిటీలో కోర్సులకు గుర్తింపు
- ఫీజరియంబర్స్‌మెంట్‌తో సామాన్యులకు చోటు
- కంప్యూటర్లు ప్రవేశ పెట్టి యువతకు దారి చూపిన రాజీవ్
- అసెంబ్లీలో చర్చ సందర్భంగా సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,,మనసాక్షి:**:యువత నైపుణ్యాభివృద్ధికే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యువతకు నిపుణులతో స్కిల్స్ కల్పించి వారిని ప్రపంచంతో పోటీపడేలా చేస్తామని అన్నారు. అసెంబ్లీలో స్కిల్ యూనివర్శిటీ బిల్లుపై సిఎం మాట్లాడారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని.. వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల నిరుద్యోగం పెరుగుతోందన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. వీరికి ఫీజులు కూడా తక్కువేనని, కనీసంగా ఏడాదికి 50వేలు నిర్ధారించారని అన్నారు. అసవరమైతే ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా ఆదుకుంటామని అన్నారు. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ కారణమని

మిగతా 2లో

## కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు



- కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం
- నాలుగు గంటలు నిలుచున్నా మైక్ ఇవ్వలేదు
- రాష్ట్రంలో మహిళలకు రోణ లేకుండా పోయింది
- మీడియా సమావేశంలో మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్,మనసాక్షి:** కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తేనే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం ఇచ్చేవారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులున్నా.. మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే

మిగతా 2లో

మనసాక్షి
తెలంగాణ
2
epaper.manasakshi.in| హైదరాబాద్ | శుక్రవారం 02 ఆగష్టు 2024

# యువత నైపుణ్యాభివృద్ధికే స్కిల్ యూనివర్సిటీ

సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని.. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారన్నారు. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని..ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు.

మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని.. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశమని ప్రకటించారు. స్కిల్స్ 17 కోర్సులను యూనివర్సిటీలో ప్రవేశపెట్టనున్నామని.. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్స్ అందిస్తామన్నారు. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్ కు అవకాశం ఇస్తున్నామని.. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. భవిష్యత్ లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. బీఆరెస్ నేతలకు రాజకీయ ప్రయోజనం తప్ప.. ప్రజల ప్రయోజనం పట్టదు..రైతు రుణమాఫీపై చర్చ జరగకూడదని బీఆరెస్ నేతలు ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు. స్కిల్స్ యూనివర్సిటీపై చర్చ జరగకూడదని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదుల తో వాదించేలా కృషి చేశామని.. దళిత బిడ్డలు సంతోషపడే రోజు వస్తే నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ప్రధాన ప్రతిపక్షం వాకౌట్ చేసి వెళ్లిపోయారు.. అందుకే వాళ్ల నుంచి ఏమైనా ఆశిస్తే.. కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్టేనన్నారు. వాళ్లకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

## ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న మౌళిక సమస్యలను పరిష్కరించా లన్నారు. స్వచ్ఛదనం ? పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై గురువారం అన్ని జిల్లా కలెక్టర్లతో సీఎస్ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. స్వచ్ఛదనం ? పచ్చదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్లలె ప్రకృతి వనాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులతో పాటు ఇతర వనాల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఏవైనా ఎండిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు అరికట్టే చర్యలు, ఇంకుడు గుంతల నిర్వహణ, కొత్త ఇంకుడు గుంతల ఏర్పాట్లపై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐదు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో రోజుకో ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక రూపొందించి వాటి వివరాలను ఇప్పటికే కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 5న ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించడం, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని మన రాష్ట్రంలో చాలా మంది కలెక్టర్లు యువకులే ఉన్నారని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎస్ సూచించారు. ప్రతి గ్రామంలో చురుకుగా ఉన్న యువజనల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ ఎలుసింగ్ మేరు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, మున్సిపల్ శాఖ కమిషనర్ వీపీ గౌతమ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల

సంబంధించిన దస్త్రాన్ని ఇటీవల గవర్నర్ ప్రభుత్వానికి పంపించారు. తెలంగాణ కోసం ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లిన ఆచార్య కోదండరాంకు గత ప్రభుత్వం ఎంత గౌరవం ఇచ్చిందో తెలియంది కాదు. ఆయనకు సముచిత గౌరవం ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా తిరిగి ఆయన పేరుతోపాటు గతంలో ఎంపిక చేసిన ఆమిర్ అలీఖాన్ పేరును గవర్నర్‌కు పంపాలని నిర్ణయం.

భారాస ప్రభుత్వం నిజాం షుగర్స్‌ను విస్మరించింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మంత్రి శ్రీధర్‌బాబు ఛైర్మన్‌గా ఉపసంఘాన్ని నియమించింది. సంఘం నివేదిక ప్రకారం రెండు విడతలుగా బకాయిల చెల్లింపులకు నిర్ణయం తీసుకున్నాం. ఇథనాల్, విద్యుత్ ఉత్పత్తికి పరిశ్రమలో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించాం. ఈ అంశాన్ని కూడా ఉపసంఘానికి అప్పగిస్తూ నిర్ణయం.

హైదరాబాద్ నగర అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటితో శామీర్‌పేట చెరువును నింపుతాం. అక్కడి నుంచి ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లకు తరలించేందుకు నిర్ణయం. 15 టీఎంసీల గోదావరి జలాల్లో 10 టీఎంసీలు నగర తాగునీటికి, 5 టీఎంసీలు జంట జలాశయాలు, మూసీలో నిత్యం తాజా నీరు ప్రవహించేలా కేటాయించాలని నిర్ణయం.

ధరణి.. భూ సమస్యలపై శుక్రవారం సభలో స్వల్ప కాలిక చర్చ



నిర్వహిస్తాం. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ ఇటీవలే నివేదిక ఇచ్చింది. దీనిపై సభలో చర్చ పెట్టాలని నిర్ణయం" అని పొంగులేటి వివరించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు

వరుసగా ఉద్యోగ ఎంపిక పరీక్షలు

మంత్రి పొన్నం మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్‌లో ఒకసారి షెడ్యూల్ ప్రకటిస్తే చట్ట ప్రకారం ఉద్యోగ నియామకాలు పూర్తవుతాయని అన్నారు. ఉద్యోగ ఎంపిక పరీక్షలు వరుసగా ఉంటాయన్నారు. "హుస్నాబాద్ పీఠభూమి ప్రాంతం. ఇక్కడ 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు కింద డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థ నిర్మాణం, భూసేకరణకు రూ.437 కోట్ల కేటాయింపునకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గతంలో భూ సేకరణను పట్టించుకోలేదు. ఎన్జీటీ కేసు, భూ సేకరణ సమస్యలు ఉన్నాయి. పనులు పూర్తయితే ఘన్‌పూర్ ప్రాంతం వరకు నీళ్లు అందుతాయి.

తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు, నియామకాలకు సంబంధించినది. దీనిలో భాగంగా నైపుణ్య విశ్వవిద్యాలయానికి సీఎం శంకుస్థాపన చేయడం శుభపరిణామం. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పంపిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఉంటుంది. జీవో 317 సబ్ కమిటీలో నేను సభ్యుడిగా ఉన్నాను. ఇప్పటికే అన్ని శాఖల కార్యదర్శులతో సమావేశాలు జరిగాయి. త్వరలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం" అని వివరించారు.కేరళకు అండగా నిలవాలని నిర్ణయం

కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విపత్తులో మరణించినవారి ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి మండలి సంతాపం తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వ పక్షాన బాధితులకు అండగా నిలబడాలని నిర్ణయించింది. ఆ ప్రాంతాల్లో వైద్యం, ఆర్థిక, మానవ వనరులు, యంత్రాలు తదితరాలను అందజేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఆ రాష్ట్ర సీఎస్‌తో మాట్లాడి సహాయ సహకారాలు అందజేయనున్నట్లు మంత్రులు తెలిపారు. జీహెచ్ఎంసీలో కొత్తగా విలీనం చేయాల్సిన గ్రామాల అంశం మంత్రిమండలిలో చర్చకు వచ్చింది. దీనిపై మంత్రివర్గ ఉప సంఘం వేయాలని నిర్ణయమైంది. ధరణి పేరు మార్చి భూ మాతగా పెట్టాలన్న చర్చ జరిగింది. శుక్రవారం శాసనసభలో దీనిపై చర్చించాలని మంత్రిమండలి నిర్ణయించింది. రైతుభరోసా అమలు, విధి విధానాలపై చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణ అంశమూ చర్చకు వచ్చినట్లు తెలిసింది.

# కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

మైకు ఇవ్వలేదు. పార్టీ మారటం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి భారాస ఎమ్మెల్యేలు రాలేదా? రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే మీరు ఆయన బతుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా? నా వల్లే సీఎల్పీ పదవి పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇవ్వాలని ఆయన ఎందుకు అడగలేదు? సభలో లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించాలి? ఆడబిడ్డ అయితే.. శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైందని సబిత అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన, సోనియా నాయకత్వం అని ఊదరగొడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రజా పాలన అంటే ఎలా ఉంటుందో మార్పు తీసుకొస్తారన్న నమ్మకంతో ఆడబిడ్డలందరూ కాంగ్రెస్‌కు ఓటేశారు. గ్యాస్



సబ్సిడీ, మహిళలకు నెలకు రూ. 2500 వంటి హామీలకు ఆడబిడ్డలు ఆకర్షితులై గెలిపించారు. కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుంది..

రోజు ఉదయం లేస్తే ఏ టీవీలో ఏం వార్త కనిపిస్తుందో, ఏ పేపర్‌లో ఏ వార్త చదవాల్సి వస్తుందో అని అమ్మాయిల తల్లిదండ్రులు వణికిపోతున్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలపై మొన్న అసెంబ్లీలో మాట్లాడిన 48 గంటల్లోపే హైదరాబాద్ నగరంలో ఐదుగురిపై అత్యాచారం జరిగింది. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేదు అని సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు.

## ఆందోళన కలిగిస్తున్న అత్యాచార ఘటనలు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట చోటు చేసుకుంటున్న అత్యాచార ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు.

తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచార ఘటనలను తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేవలం 48 గంటల్లోనే నాలుగు చోట్ల సామూహిక అత్యాచారాలు చోటు చేసుకోవడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. మహిళలకు భద్రత లేకపోవడం కారణంగానే ఈ క్రూరమైన చర్యలకు దుండగులు పాల్పడుతున్నారు. ఈ వరుస ఘటనలు రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతలను ఎత్తి చూపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ, ఒక హోం మంత్రి లేకపోవడం దారుణం. హోంమంత్రి లేకపోవడం కారణంగా నేరాల సంఖ్య పెరిగిపోతుందన్నారు. వనస్థలిపురం, శాలిగౌరారం, నిర్మల్, పుప్పాలగూడలో జరిగిన ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# విజయవంతంగా పేదలకు పెన్షన్ల పంపిణీ

**రెండోనెలలోనూ సమర్థంగా పంపిణీ పూర్తి**

**హర్షం వ్యక్తం చేసిన పవన్, లోకేశ్**

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది.పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని గురువారం ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారని చెప్పారు. పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రజలకు చేరువైందని వ్యాఖ్యానించారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు అని అన్నారు. గత పాలకులు




రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియాకు ఆయన స్పందించారు.

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన షూటర్ స్విప్నల్ కుశాలెకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. మన దేశానికి మరో పతకం దక్కడం సంతోషాన్ని కలిగించింది. 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్యం సాధించిన యువ షూటర్ స్వప్నిల్ కుశాలెకు హృదయపూర్వక అభినందనలు. ఈ ఒలింపిక్స్ లో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేకువజామునే మొదలైంది. ఎమ్మెల్యేలు, అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. విజయవంతంగా పెన్షన్ల పంపిణీపై విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒకటో తేదీన తెల్లవారి 6 గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే తమ కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే తమకు ఆశీస్సులు అని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమని పేర్కొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉపవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి. ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.



# గెలిచిన వారు ..ఓడిపోయిన వారిపై పగసాధిస్తారా?

**రెడ్‌బుక్ పేరుతో వేధింపులు తగవు**

**ప్రజలకు ఆశపెట్టి..అధికారంలోకి వచ్చారు**

**మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి**

**తిరుపతి:**ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని... గెలిచినప్పుడు ఓడిపోయిన వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదని మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు. 40 సంవత్సరాలు గా తాను రాజకీయాల్లో ఉన్నానని.. ఈరోజు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిందంటూ వ్యాఖ్యలు చేశారు.

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఎంతటి పరాజయాన్ని చవిచూసిందో అందరికీ తెలిసిందే. వైసీపీకి కేవలం 11 సీట్లను మాత్రమే కట్టబెట్టారు ప్రజలు. కూటమి భారీ విజయం సాధించడం.. ఆపై చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడం అంతా జరిగిపోయింది. అయితే ఎన్నికల్లో ఓటమి పాలైన అప్పటి మంత్రులు



ఏమయ్యారో అనే టాక్ నడుస్తోంది. పరాజయం తర్వాత వైసీపీ నేతలు ఒక్కరు కూడా మీడియా ముందుకు రాని పరిస్థితి. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఏపీ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు కొనసాగిస్తాను అన్న చంద్రబాబు నేడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆశ పెట్టి...పేదల కడుపు కొట్టారని విమర్శించారు. రెడ్ బుక్ పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్ని పథకాలు నాశనం చేశారని.. అయినా పర్లేదు కానీ విద్య, వైద్యం పథకాల జోలికి వెళ్ళద్దని బాబు, లోకేష్, పవన్‌లకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబును ఒక విషయంలో అభినందిస్తున్నాను...బాబు తన సామాజిక వర్గం ద్వారానే విజయం సాధించగలిగారు అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ కులాల గురించి ప్రస్తావించ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏదో తప్పు చేశామని ప్రజల్లో తప్పుడు అభిప్రాయం వెళ్ళిందన్నారు. జగన్ కార్యకర్తలతో మాట్లాడి బలపడుతున్నారని.. ఈ రకంగా జగన్ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబు పెట్టిన బ్రాండ్లు ఇప్పుడు కొనసాగుతున్నాయన్నారు.

## వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించడం హర్షనీయం

**శాలిగౌరారం ఆగస్టు 01మనసాక్షి**

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో గురువారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందనిస్పష్టం చేయడం తెలంగాణలోని యావత్తు దళిత జాతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అనడానికి నిదర్శనం అన్నారు. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు చేసిన ఈ ఉద్యమానికి ,అమరుల త్యాగాల ఫలితమే నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో పోరాటం చేసి ఎంతోమంది అమరులు అయ్యారని అమరవీరులకు నిజమైన నివాళి ఎస్సీ వర్గీకరణ పూర్తికావడమేనని అన్నారు.

## సుప్రీం తీర్పుతో అంబరాన్ని సంబరాలు

**శంకర్‌పల్లి: ఆగస్ట్ 01: (మన సాక్షి)**



: యస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో శంకర్‌పల్లి చౌరస్తాలో గురువారం ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ అన్యాయం మీద – న్యాయం...అధర్మం మీద – ధర్మం...అసత్యం మీద – సత్యం...ఓటమి మీద – విజయం...గెలిచిందన్నారు. ఈ సంబరాల కార్యక్రమంలోఎమ్మార్పీఎస్, మాజీ ఎంఇఎఫ్ నాయకులు సామాజిక కార్యకర్త ఆశీర్వాదం, రామచంద్రర్, లక్ష్మయ్య, నర్సింలు, శ్రీరామ్, రాజ్ కుమార్, హరిష్ పాల్గొన్నారు.

## సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**కంగ్టి, ఆగస్టు 01, మన సాక్షి :-**



సిజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ సత్తయ్య, వైద్యాధికారి నాగమణి ఉన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు , ఏఎన్ఎంలు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాకాలంలో వివిధ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వందశాతం వ్యాధులు మనం త్రాగే నీటి వల్లే వస్తాయని, ప్రజలు రక్షిత త్రాగునీటిని మాత్రమే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నర్సింలు ,పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్ లో లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీ

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఆగస్టు 01, మనసాక్షి :**



షాద్ నగర్ పట్టణంలోని పలు లాడ్జీల్లో పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాలలో బస చేసే లాడ్జీల్లోని రికార్డులను షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి, ఎస్ఐ సుశీల తదితర పోలీసు బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. లాడ్జీల్లో బస చేసే వారి వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, అందరి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జి కి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు ఉదయాన్నే పోలీసులకు అందజేయాలని సూచించారు. లాడ్జిలలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించారు. ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఉండాలో వాటి గురించి ప్రత్యేకంగా వివరించారు. ఖచ్చితంగా సీసీ కెమెరాలు అమర్చాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా లాడ్జి నిర్వాహకులకు సిఐ పలు సూచనలు సలహాలు అందజేశారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**లక్షెట్టిపేట్ ఆగస్టు 01 (మన సాక్షి)బీ**



లక్షెట్టిపేట్ మండలం లోని జెండా వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కాసం కుమారస్వామి, ప్రస్తుత ఉపాధ్యాయులు వాణిశ్రీ వారి సహకారంతో హనుమంత్ పల్లి గ్రామం నుంచి పాఠశాలకు వస్తున్న ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లు, మరో 10 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశోదర,జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ ఉన్నత స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్పి చింత ప్రణీత్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 01 మనసాక్షి :-**



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఆగస్టు 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ తెలిపినారు.
ఎలాంటి అనుమతి లేకుండా ధర్నాలు సభలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ తెలిపారు.

# ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

**సికింద్రాబాద్ ఆగస్టు 01, మనసాక్షి**

నిండు అసెంబ్లీలో అత్యున్నతమైన ముఖ్యమంత్రి హోదలో ఉండి మహిళ ఎమ్మెల్యేలను అవమానపరిచే విధంగా త్ మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చంద్రయ్య హెూటల్ వద్ద బీఆర్ఎస్ పార్టీశ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి డౌన్ డౌన్ సీఎం అంటూ నినాదాలు చేశారు.



ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మహిళ ఎమ్మెల్యేలను కించపరిచే విధంగా మాట్లాడడం దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. అహంకారపూరితంగా నిండు సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలే గుణపాఠం చెబుతారని ఆమె స్పష్టం చేశారు. వెంటనే రేవంత్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకొని మహిళ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్, వసంత, మహమ్మద్, ఎల్లయ్య, గౌస్, నర్సింగ్, అయోధ్య, పొన్నాల రాజు, అమర్, మల్లేష్, శ్రీ రాములు, అల్లా బక్షు, నరేష్, దేవయ్య, కిట్టు, మోహన్, శ్యామ్ సన్, రామప్ప, రాజు, శ్రీరామ్ నాయక్, ప్రవీణ్, గోపి, మహేందర్, శంకర్, సంతోష్, విజయ, మహేశ్వరి, రమా, శారదా, రజిని పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

**శేరిలింగంపల్లి (ఆగష్టు 01)మన సాక్షి**



సీఎం రేవంత్ రెడ్డి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మియాపూర్ చౌరస్తా వద్దా ఉద్రిక్తత వాతావరణం లో పెద్ద ఎత్తున ధర్నా కొనసాగించారు ఈసందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా రంగారావు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గౌరవ ప్రథమైన ముఖ్యమంత్రి స్థానం లో ఉండీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరచటం సబబు కాదని నిండు సభలో ఉండీ అక్కడ ప్రతి విషయం రికార్డ్ అవుతుందని తెలిసి కూడా ఒక మహిళపై దిగజారి మాట్లాడటం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేశారు అనంతరం మియాపూర్ పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేసి మియాపూర్ పోలిస్ స్టేషన్ కి తరలించారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.




**నేలకొండపల్లి, ఆగస్టు 1 మన సాక్షి:**

తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో హామీలు అమలు కోసం గురువారం ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను ఇంచార్జీ తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ...గ్యారంటీలు అమలు చేయకుంటే ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 8 న చేపట్టనున్న చలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి ని విజయవంతం చేయాలని కోరారు. గ్యారంటీలు, అమలు చేసే వరకు ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈఐ ! కార్యక్ర మంలో పార్టీ నాయకులు పి. నాగేశ్వరరావు, పెద్దపాక వెంకన్న, దాసరి వంశీ, ఇఫూ నాయకులు రాజపుత్ర జనార్దన్ సింగ్, లక్కం మంగయ్య పవీణ్, పకీలా. రాజశేబర్ ఉమారాణి, రేణుక తదితరులు, పాల్గొన్నారు.

### చెరువును తలపిస్తున్న పాఠశాల, అంగన్వాడీ కేంద్రం

**నేలకొండపల్లి, ఆగస్టు 1 మన సాక్షి:**



మండలం లోని మంగాపురంతండా పాఠశాల, అంగన్వాడీ కేంద్రం చెరువు ను తలపించే విధంగా వర్షపు నీరు చేరి ప్రమాదకరంగా ఉంది. అంగన్వాడీ కేంద్రంలో 18 మంది చిన్నారులు, పాఠశాలలో 22 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ రెండు ఉన్న ప్రాంగణం వర్షపు నీటి తో అధ్వానంగా మారింది. దీని వలన అంగన్వాడీ కేంద్రం కు వచ్చే చిన్నారులు. గర్భిణీలు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. ఎక్కడ కాలు జారి పడిపోతామోనని భయంతో వణికిపోతున్నారు. ఇక చిన్నారులు. పాఠశాల విద్యార్థులు ఉన్న చోట ఇలా ఉంటే వారి ఆరోగ్యం ఎలా ఉంటుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గురువారం విద్యార్థులతల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. అధికారుల తీరు పై మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా తల్లిపాల వారోత్సవం

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఆగస్టు 01, మనసాక్షి :**



షాద్ నగర్ పట్టణం లోని ఫరూక్ నగర్ లో 10వ సెంటర్ లో తల్లి పాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సి.పి.డి.ఓ నాగమణి, సూపర్ వైజర్ వెంకటమ్మ, డాక్టర్. నాగేంద్ర బాబు, హెల్త్ సూపర్ వైజర్. సువర్ణ ఏ.వి.ఎం. సుందరి అలాగే ఫరూక్ నగర్ పట్టణం లోని అన్ని అంగన్వాడీ సెంటర్స్ లోని టీచర్లు సి. కవిత, శోభా, రాణి, వసంత, నాగజోతి, భారతి, రేణుక, దేవి, పుష్పలత, నుశ్రత్ బేగం, ఆశా వర్కర్స్ మంజుల, మల్లేశ్వరి పార్వతి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మండవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ సంబరాలు

**ముదిగొండ ( మన సాక్షి) ఆగస్టు 1**



మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో మాదిగ అమరుల త్యాగాలకు ఈ తీర్పు అంకితం అని గర్వంగా యూత్ ఆధ్వర్యంలో తెలియజేశారు. వర్గీకరణకు సహకరించిన బిజెపి పెద్దలకు మా హృదయపూర్వక ధన్యవాదములు అని పెద్దమండవ గ్రామం ఎమ్మార్పీఎస్ యూత్ తెలియజేశారు. ఇందుమూలంగా రానున్న తరానికి వారు భవిష్యత్తుకు పునాది వేసిన మంద కృష్ణ మాదిగ అన్నాకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ అందరి సమక్షంలో ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగినది.. ఈ కార్యక్రమం పెద్దమండవ గ్రామ ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో జరుపబడినది...

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 01 మనసాక్షి :-**



నిండు అసెంబ్లీలో బుధవారం మహిళా ఎమ్మెల్యే లను అవమానపరిచే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మాజీ శాసనసభ్యుడు ఎస్ ఆర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తా దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ మాట్లాడుతూ బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో బీఆర్ఎస్ మహిళా శాసన సభ్యుల పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వాఖ్యలకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిండు సభలో మహిళ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలే తగుణ పాట చెబుతారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తను చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సుతారి రామ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గట్టు రఘు, ఎంకే హనుమంతు, పళ్ళ వెంకట్ రాములు రామ్ రెడ్డి బోయ లక్ష్మణ్, పూడూరు శీను, వెంకట్, అనిల్, సిద్ధం లక్ష్మణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి రైతుల్ని మోసం చేసిన కేంద్ర బడ్జెట్

**మిర్యాలగూడ,జూలై 01, మన సాక్షి:**



మరోసారి రైతుల్ని కేంద్ర బడ్జెట్ మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య లు అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు మండలంలోని యాదగిరిపల్లి గ్రామంలో రైతులను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను దగ్ధం చేశారు. 25వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకు పూనుకుందన్నారు. రైతు వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ, రైతులు కన్నకంటి శీను,బంటు రామస్వామి,టీ.లక్ష్మయ్య,వెంకన్న, రవి,నాగయ్య,బిక్కం,సాబ్,గువ్వల వెంకటయ్య,చింతమల రాములు, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తే చర్యలు

### - జిహెచ్ఎంసి కమిష్ నర్ ఆమ్రపాలి కాట

**శేరిలింగంపల్లి (ఆగస్టు01)మన సాక్షి**




శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని జిఎస్ఎం మాల్ తో పాటు. నగరంలోని పలు మాల్స్, మల్టీప్లెక్స్, సినిమా థియేటర్లు లలో నిబంధనలకు విరుద్ధంగా ప్రజల నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అట్టి విషయ మై తనిఖీలు చేయుటకు ప్రత్యేకంగా టీమ్స్ వేసినట్లు తెలిపారు. సంబంధిత టీమ్లు తనిఖీలలో కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నట్లు వెల్లడైందన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్ కింద రిజిస్టర్ చేసుకుని, మల్టిపుల్ స్క్రీన్ నడిపిస్తున్నట్లు బయటపడిందన్నారు. అదేవిధంగా అక్కడ ఫుడ్ స్టాల్స్ ను తనిఖీ చేయగా కొన్ని చోట్ల ఫుడ్ స్టాల్ లలో అమ్ముతున్న తినుబండారాలు నాణ్యత లేనివిగా గుర్తించినట్లు తెలిపారు.
ఈ నేపథ్యంలో తనిఖీలలో అక్రమాలకు గుర్తించిన ఆయా మాల్స్ కు, మల్టీప్లెక్స్ లకు కమిషనర్ ఆదేశాల మేరకు ఆయా క్షేత్రస్థాయి అధికారులకు నోటీస్ లు జారీ చేసారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

## ఎస్సీ వర్గీకరణ తో మాదిగులకు న్యాయం.

**నేలకొండపల్లి,ఆగస్టు 1 మన సాక్షి:**



ఎస్సీ వర్గీకరణ తో ఎస్సీ ఉపకులంలోని మాదిగులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు. మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు....ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు ను స్వాగతించారు. ఇలాంటి సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు కు కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ ను వెంటనే అమలు చేసేందుకు సీఎం రేవంత్రెడ్డి చర్యలకు ప్రకటించటం పట్ల మాదిగులకు అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ ను అమలు చేసేలా ఆర్డినెన్స్ కూడ తెచ్చేందుకు ముందుకు రావటం సంతోషంగా ఉందని అన్నారు. కాగా ప్రవేట్ రంగంలో కూడ రిజర్వేషన్ల ను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 30 ఏళ్ల గా ఈ విజయం –కోసం పాటుపడ్డ మాదిగ సోదరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

**నారాయణపేట టౌన్, ఆగస్టు 01 మనసాక్షి :-**



విద్య బోధనలో ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో న్యాస్ –2024 ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరై పరిశీలించారు. 3,6,9 తరగతులకు జిల్లా రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ప్రశ్నాపత్రాల తయారీ విద్యాబోధన తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు విద్యార్థులను ప్రిపేర్ చేసెల ఉపాధ్యాయులు ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ. విద్యాసాగర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితం విచ్చిన్నం

### - రూరల్ ఎస్ఐ నరేష్

**మిర్యాలగూడ, ఆగస్టు 01, మన సాక్షి:**



మత్తు పదార్థాల వినియోగంతో జీవితం విచ్చిన్నం అవుతుందని మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ అన్నారు.గురువారం మండల పరిధిలోని అవంతిపురం గురుకుల పాఠశాలలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర సూచనల మేరకు "మిషన్ పరివర్తన" కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.మారిన కొత్త చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎస్సై సూచించారు.

## తడ్కల్ ఏపీజీవీబీకి రైతుల పరుగులు

**కంగ్టి, ఆగస్టు 01, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలోని ఏపీజీవీబి బ్యాంక్ వద్ద గురువారం రుణమాఫీ డబ్బుల కోసం రైతులు పరుగులు పెట్టారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ.. ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున డబ్బులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రోజుకు 50 మందికి మాత్రమే రెన్యువల్ చేయబడుతుందని వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెన్యువల్ నిరంతర ప్రక్రియ అని అన్నారు.

**" పింఛన్ డబ్బులు ఇవ్వడం లేదు "**

తడ్కల్ గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంక్ వద్ద గురువారం వృద్ధులు, వికలాంగులు వితంతువులు, అవస్థలు తప్పడం లేదు రుణమాఫీ డబ్బుల కోసం పరుగులు పెడుతున్న రైతులు బ్యాంక్ మిత్ర ద్వారా పింఛన్ డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పింఛన్దారులు కోరుతున్నారు. రుణమాఫీ డబ్బుల కోసం గూగుల్ పే ఫోన్ పే బంధు ఉండడంవల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గూగుల్ పే, ఫోన్ పే సమస్యను పరిష్కరించి రైతులు డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బ్యాంక్ లో డబ్బులు కట్టే వారి, విడ్రా చేసుకునే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని లబ్ధిదారులు అంటున్నారు. విడ్రా కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 01 మనసాక్షి :-**



జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ, సింగారం చౌరస్తా, మండలంలోని జిలాల్ పూర్ గ్రామం లో సీజనల్ వ్యాధులపై సాంస్కృతిక కార్యక్రమాలు పల్లె జాన పదాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వర్షాకాలంలో నీటిని వేడి చేసి చల్లార్చి వడపోసిన తర్వాత తాగాలని వారు ప్రజలను కోరారు. ఈగలు, దోమలు ముసిరిన ఆహారం తినకూడదని అదేవిధంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలని,ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కళారూపాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య, చెల్లా లక్ష్మి, అరుణ, సుగుణ, రాధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**గజ్వేల్,ఆగస్టు01,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.గచ్చుబాయి బాలరాజు 15వేల రూపాయలు మరియు చెక్కల చంద్రశేఖర్ 17వేల రూపాయలు ఇరువురికి చెక్కులను అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

### మిర్యాలగూడలో విత్తనాభివృద్ధి సంస్థను సందర్శించిన సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

**మిర్యాలగూడ, ఆగస్టు01, మన సాక్షి :**



నకిలీ విత్తనాలను గుర్తించి వాటిని అరికట్టే బాధ్యత అధికారులదే అని కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుకేత అన్వేష్ రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మరియు గిడ్డంగులను సందర్శించారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి సుకేత అన్వేష్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సమయంలో ఏ విత్తనములు వాడాలి ఏ ఎరువులు వాడాలి అనే విషయాన్ని వారితో చర్చించి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. మార్కెట్లోకి వస్తున్నటువంటి నకిలీ విత్తనాలని పసిగట్టి వాటిని నిర్మూలించాలని అధికారులను సూచించారు. రైతు ఈ దేశానికి వెన్నుముక లాంటి వ్యక్తి రైతు మంచిగా ఉంటే దేశం పచ్చగా ఉంటుందని ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. గిడ్డంగుల సంస్థలను ఎరువుల సంస్థలను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు కెతావత్ శంకర్ నాయక్, నల్గొండ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిళ్ల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్ , తలకొప్పుల సైదులు , దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కౌన్సిలర్లు14 వ వార్డు కౌన్సిలర్ గంధం రామకృష్ణ , 20 వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి , బత్తుల సాయి ప్రసన్న, సంబంధిత ఆఫీసర్లు కృష్ణవేణి, సంధ్యారాణి, ఆదినారాయణ రెడ్డి, వినయ్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి సాగు చేస్తే జైలుకు: సీఐ

**కంగ్టి, ఆగస్టు 01, మన సాక్షి :-**

పంట చేలలో గంజాయి సాగు చేస్తే జైలుకు పంపిస్తామని కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం కంగ్టి మండలంలోని చౌకన్ పల్లి, రామ్ సింగ్ తండా,జిర్గి తాండ,మీట్టు తాండ, బోర్గి, సర్దార్ తాండ, హత్య తాండ, ముకుంద తాండ,వాచు తాండ, శివారులోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, గంజాయి పట్ల తనిఖీ చేశారు. సీఐ మాట్లాడుతూ.. గంజాయి సాగు చేసినా, అమ్మినా నేరమని, అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపి వేస్తామన్నారు. పంట పొలాల్లో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్న వారి సమాచారం అందినచో వారికి రూ.2500 అందిస్తామని అలాగే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ నెంబర్లకు 8712656709,872656734,8712656760 సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పదోన్నతి బాధ్యత పెంచుతుంది

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



**నారాయణపేట టౌన్, ఆగస్టు 01 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి.అంజిలయ్య ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఏఎస్ఐ రాంక్ వన్ స్టార్ ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి. డీఎస్పీ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 01 (మన సాక్షి)**

ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో కార్యక్రమంలో భాగంగా అగష్టు 2 న బొల్లగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18 న జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర జిల్లా వ్యాపితంగా నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న గీత కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో కార్యక్రమంలో భాగంగా సభలు, సమావేశాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడం వెంకటేశ్వర్లు, బబ్బూరి ఉప్పలయ్య, గునిగంటి మోహన్, పానుగంటి వీరస్వామి, వీరస్వామి, మొగుళ్ళ యాకన్న, మండల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు దక్కుతుంది

### అంగన్వాడి సూపర్వైజర్ కవిత

**మహబూబాబాద్ జిల్లా ఆగసు 01 మన సాక్షీ**



ప్రతి ఉద్యోగి వారు చేసిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ కవిత అన్నారు. గురువారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ –1(అయా) అంగన్వాడి సహాయకార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న నాగెల్లి భద్రమ్మ పదవి విరమణ పొందిన నేపథ్యంలో అంగన్వాడి టీచర్లు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉత్తమ సేవలందించే గుణం ప్రతి ఉద్యోగి లో ఉండాలని గర్భిణీలకు, చిన్నారులకు భద్రమ్మ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తిండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, లలిత, జ్యోతి, కలమ్మ, విజయ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధాలాపురం పంచాయతీ సెక్రెటరీగా ఝాన్సీ బాధ్యతలు

**మిర్యాలగూడ,జూలై 01, మన సాక్షి:**



మిర్యాలగూడ మండలం బాధాలాపురం గ్రామపంచాయతీ సెక్రెటరీ ధనావత్ ఝాన్సీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గాదెనబోయిన హరితేజ కృష్ణ గౌడ్, గ్రామ పెద్దలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు సహకారం అందిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, ఆశా వర్కర్ రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పూజలు

**నాగిరెడ్డిపేట్, ఆగస్ట్,01,మనసాక్షి:-**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రిలింగ రామేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల దీవెనలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని వారి దీవెనలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు క్యాబినెట్లో మంత్రి పదవి రావాలని ప్రార్థించారన్నారు,ఈ కార్యక్రమంలో తాండూర్ కిచన్నపేట్ పిఎసిఎస్ చైర్మన్ ఆకిరి గంగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వేముల సంగయ్య, తాండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల చింటూ, సీనియర్ నాయకులు జి ప్రభాకర్ ,మునిగి పల్లి సంగయ్య, దీప్తి యాదగిరి, వడ్ల సురేష్, వెంకటేశం, ఎరుమల్లి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో భార్గవ కృషి మరువలేనిది

**మిర్యాలగూడ, ఆగస్టు 01, మన సాక్షి :**



హైదరాబాద్ లోని సిసిఎం బి వ్యవస్థాపన కై కృషి చేయడమే కాకుండా భారతదేశంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి కృషి చేసిన శాస్త్రవేత్తలలో పీఎం భార్గవ కృషి మరువలేనిదని తెలంగాణ టీచర్స్ ఫోరమ్ నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. గురువారం పీఎం భార్గవ 7వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక మిర్యాలగూడలోని కెఎల్ఎన్ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 51 ఏ హెచ్ ఆర్టికల్ రూపకల్పనలో పీఎం భార్గవ కృషి ఉన్నదని నేటి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని ఆధునిక శాస్త్రవేత్తలుగా మారాలని అన్నారు. నాటికి నేటికి శాస్త్రీయ దృక్పథమే రుసువైనదని అశాస్త్ర విషయాల జోలికి వెళ్లకుండా విద్యార్థులు పరిశోధన రంగంలో రానించి మంచి శాస్త్రవేత్తలుగా భవిష్యత్తులో ఎదగాలని అన్నారు. తదనంతరం జన విజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి రచించిన హెల్త్ డ్రింక్ కావాలా కూల్ డ్రింక్ కావాలా మరియు ఆహార పదార్థాలలో కల్తీని గుర్తించడం ఎలా అనే పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి జనవిజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్,అధ్యాపకులు,తెలంగాణకళావేదిక అంకెపాక కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**మాడుగులపల్లి,ఆగస్టు 01,మన సాక్షి:**



మండలంలోని దామరచర్ల ప్రాజెక్టు ఆగా మోత్కూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్స్ రజిని, నాగమణి లు పాల్గొని మాట్లాడుతూ తల్లులకు, కిశోర బాలికలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలలో పోషక విలువల గురించి పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని కొలెస్ట్రాల్ ఉంటుందని వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని పుట్టుకామెర్లు రావని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ హేమలత , షకీరాబాను, పద్మ ,ఏఎన్ఎం వనజాత, ఆశా వర్కర్లు కోటమ్మ, సావిత్రి, ఆయా సోమమ్మ, స్వప్న ,తల్లులు, కిశోర బాలికలు, పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**మాడుగులపల్లి: ఆగస్టు 01: మన సాక్షి:**



భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు అన్నారు .గురువారం మండల కేంద్రంలోని సైదులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ జాతిని ఐక్యం చేసి ఎస్సీ వర్గీకరణను సాధించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ కే దక్కిందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కువగా మాదిగలు ఉన్నప్పటికీ చట్టసభల్లో అవకాశాలు తక్కువగా ఉండడం మూలంగా మాదిగలు వెనకబడుతున్నారని అన్ని రంగాలలో మాదిగలకు సమన్యాయం దక్కే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమని ప్రభుత్వాలు తీర్పును స్వాగతించే సట్టసభలలో ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు దర్శనం రాంబాబు,మండల నాయకులు దర్శనం శ్రీను, బొలికొండ సైదులు, బొంగరాల చక్రపాణి ,పందిరి సతీష్, చెరుకుపల్లి రాజు, వల్లపుదాసు కిరణ్ ,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక

**రామసముద్రం,ఆగస్టు 01, మన సాక్షి:**




రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో తల్లిదండ్రుల నూతన కమిటీని ఏర్పాటు చేసేందుకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆగస్టు 1వ తేదీన ఎన్నికల ప్రకటనను జారీ చేసింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటర్లు జాబితాను పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులోకి తీసుకొచ్చారు. 5వ ఓటర్ల జాబితాలో పై అభ్యంతరాల స్వీకరణ మరియు పరిశీలన ఓటర్ల తుది జాబితాను పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచుతారు. 8వ తేదీ తల్లిదండ్రుల ఎన్నికల కమిటీ సభ్యుల నిర్వహించాలి, తల్లిదండ్రుల కమిటీ సభ్యుల జాబితా ప్రదర్శింపబడుతుంది. తల్లిదండ్రుల కమిటీ సభ్యులచే అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులను ఎన్నుకోబడుతుంది. 8వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకి తల్లిదండ్రుల అధ్యక్షులను ఉపాధ్యక్షులచే ప్రమాణస్వీకారం చేయించబడుతుంది. మూడున్నర గంటలకు తల్లిదండ్రుల నూతన కమిటీ మొదటి సమావేశం నిర్వహిస్తారని పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ విజయోత్సవ బైక్ ర్యాలీ

## - మాదిగ జాతిని సుప్రీం కోర్ట్ లో గెలిపించిన మంద కృష్ణ మాది

**రామసముద్రం,ఆగస్ట్ 01,మన సాక్షి:**



ఈ విజయం ఎమ్మార్పీఎస్ అమరవీరులకు, 30ఏళ్లుగా పోరాడిన నాయకులు, కార్యకర్తలకు, అండగా నిలబడ్డ అన్ని వర్గాల ప్రజలకు అంకితంఅని ఎస్సీ రిజర్వేషన్స్ ఎస్సీ ల్లోని అన్ని కులాలకు జనాభా ధమాషా ప్రకారం అందేలా రాష్ట్రాలే ఎస్సీ వర్గీకరణ చేసుకొనే హక్కుందని సుప్రీం కోర్ట్ లోని 7గురు జడ్జిల బృందం లో 6గురు జడ్జిలు సమర్థిస్తూ గురువారం ఇచ్చిన తీర్పు పై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు, కార్యకర్తలు స్థానిక కుమారపురం నందు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, చేసి, అక్కడ నుండి బైక్ ర్యాలీ చేపట్టి నక్కలదిన్నె, గాంధీపురం, ఎన్టీఆర్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్, చిత్తూరు బస్టాండ్, నిమ్మనపల్లి సర్కిల్, సిటిఎం రోడ్, అంబేద్కర్ విగ్రహం, గొల్లపల్లి మీదుగా వెళ్లి రామారావు కాలనీ లో ముగించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ పాల్గొని మాట్లాడా. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర, ఎంఎస్ పి పట్టణ ఇంచార్జ్ వై. రాజా, ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరేటి వాసు, నియోజకవర్గ కో ఇంచార్జి మొపూరి మనోహర్, కౌన్సిలర్ ప్రసాద్ బాబు, ఆర్డీఎస్ రమణ, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు రాయపేట రమణ, రెడ్డి నారాయణ, బంద్రేవ్ రమణ, శ్రీరాములు, వేణు, మధు, సుబ్బు, రామారావు కాలనీ నాగ, కుమారపురం అంజి, గొల్లపల్లి రెడ్డి, నరసింహ, ఎంఎస్ఎఫ్, నాయకులు మనోజ్, పవన్, సంజయ్ లతో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఎస్సీ వర్గీకరణ హర్షించదగ్గ విషయం



**చింతపల్లి,ఆగస్టు 01,మన సాక్షి:**

ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ నేడు సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు గత 40 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న దళిత నాయకుల విజయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూర్ కృష్ణ మాదిగ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని చింతపల్లి ఎక్స్ రోడ్ పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ సుప్రీంకోర్టులో వేసిన కేసు తుది విచారణ జరిగిందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడం సంతోషించదగ్గ విషయమని వారి పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ విషయాలపై సుప్రీంకోర్టు రాష్ట్రాలకే అధికారం ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యేసు, ఎలిమినేటి నరసింహ,వింజమూర్ రవి, ఎర్ర జగన్, మాసని పెద్దయ్య, ఆరె కంటి రాధాకృష్ణ, శంకర్, వెంకటయ్య, సైదులు, నరసింహ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైవర్ల సంక్షేమమే ధ్యేయం

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఆగస్టు 01, మనసాక్షి :**



ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురు చూడకుండా డ్రైవర్లు తమ విధి నిర్వహణలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, డ్రైవర్ ప్రాణాలకు ఇలాంటి గ్యారెంటీ ఉండదని అందుకే ప్రతి డ్రైవర్ విధిగా భీమా పాలసీ చేయాలని నేషనల్ ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సలావుద్దీన్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ టాక్సీ అడ్డాపై గురువారం జరిగిన కార్యక్రమంలో కొత్తపేట కు చెందిన సురేష్ అనే డ్రైవర్ ఇటీవల కాలంలో మృతి చెందగా అతని భార్య సురేఖకు ఐదు లక్షల రూపాయలు చెక్కును స్థానిక టాక్సీ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ), టాక్సీ జేసి చైర్మన్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నాగేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితురాలు సురేఖకు జర్నలిస్ట్ కేపీ తదితరుల చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సలావుద్దీన్ మాట్లాడుతూ.. డ్రైవర్ల సంక్షేమమే యూనియన్ ధ్యేయమని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ.. ఎవరో వస్తారని ఎదురు చూడకుండా స్వతహాగా భీమా పాలసీ చేయించుకోవాలని తెలిపారు. యూనియన్లు తమ సంక్షేమం కోసం పాటుపడతాయని నాయకుల దిశా నిర్దేశంలో డ్రైవర్లు ముందుకు సాగాలని సూచించారు. యూనియన్ నాయకుల కృషికి జర్నలిస్ట్ కెపి అభినందించారు. టాక్సీ జేఏసీ చైర్మన్ నాగేష్ కుమార్ మాట్లాడుతూ.. యూనియన్లకు అతీతంగా డ్రైవర్లు అందరూ ముందుకు సాగాలని సంక్షేమం ఎవరు ఏర్పాటు చేస్తున్నారు వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రైవర్ల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న యూనియన్లను ఆదరించాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. డ్రైవర్ల సంక్షేమమే యూనియన్ ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, శివారెడ్డి, షాద్ నగర్ ఫ్రెండ్లీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, విశ్వనాథన్ శెట్టి, షేక్ మొయినుద్దీన్, ఎండి వసీం, ప్రతాపరెడ్డి, కొత్తపేట మహేష్, కొత్తపేట ఈశ్వర్, కొత్తపేట బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# 12న బీసీ డిమాండ్స్ డే గా పాటించండి

**పెన్ పహాడ్,ఆగస్టు 01,మన సాక్షి:**



ఈనెల 12వ తేదీని బీసీ డిమాండ్స్ డే గా పాటించి బీసీ డిమాండ్స్ ను అమలు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇచ్చేందుకు బీసీ శ్రేణులు కదలి రావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదే నరసయ్య, జిల్లా కమిటీ సభ్యులు రావుల కృష్ణ తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని బీసీ కుల గణన చేపడుతామని కూడా ఆ డిక్లరేషన్లలో పేర్కొన్నారని మరి కుల గణన చేయకుండా, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. డిమాండ్స్ సాధన కొరకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ జరుగుతున్న కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# శంకర్‌పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**శంకర్‌పల్లి: ఆగస్టు 01: (మన సాక్షి):**



అసెంబ్లీలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ బడ్జెట్ మీద లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన సీఎం వ్యక్తిగత దూషణ ఆరోపణలు సరికావన్నారు. కాంగ్రెస్ పార్టీకి సబితారెడ్డి అన్యాయం చేసిందని సిఎం రేవంత్ రెడ్డి అనడం ఎంత వరకు సమంజసమన్నారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్ ను చేసింది సబితారెడ్డి కుటుంబమని మర్చిపోయావా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి తన మూలాలను మరిచిపోయి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్ రెడ్డి తీసుకోవద్దని సీనియర్ నాయకులు వ్యతిరేకిస్తున్నప్పటికి సబితారెడ్డి మాత్రమే నీకు అండగా ఉన్న సంగతి మర్చిపోయావన్నారు. జిల్లాలో 25 ఏళ్ళుగా ఐదు సార్లు ఏమ్మెల్యేగా మూడు సార్లు మంత్రిగా ఓటమెరుగని నాయకురాలుగా ఏదిగిన సబితారెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డికి సిఎం పదవి రాగానే కళ్ల నెత్తికి ఎక్కాయన్నారు. సమస్యలపై నిలదీసిన నాయకురాలుపై ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. తక్షణమే ప్రజల సాక్షిగా సబితా రెడ్డికి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పార్సి బాలకృష్ణ, పాపారావు, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏజాస్, శ్రీనివాస్ అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విక్రాంత్ సింగ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**దమ్మపేట ఆగస్టు 01 మన సాక్షి:**

దమ్మపేట మండల హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అనుబంధం.
గురువారం దమ్మపేటలో. యూనియన్ అధ్యక్షుడు సున్నం వినోద్. అధ్యక్షతన. నిర్వహించిన సదస్సులో. జిల్లా కార్మిక శాఖ అధికారి. ఎండి షర్బుద్ధిన్ మాట్లాడుతూ. తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండల బోర్డు. అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ పథకానికి సంబంధించి. కార్మికుడి కూతురు డెలివరీకి. 30000.వేలు వివాహానికి 30000.వేలుకార్మికుడి సహజ మరణానికి. లక్ష 30 వేలు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే. 6,30,000.వేలు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుడికి లబ్ధిచే కోరుతుందని తెలియజేశారు. ప్రతి కార్మికుడు ఈ శ్రమ కార్డుతో పాటు. లేబర్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన . కార్యదర్శి. నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలని. ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి. ఐక్యంగా పోరాడాలని. కోరారు అనంతరం. యూనియన్ ఆధ్వర్యంలో. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కార్మికులకు అందించారు. ఈ కార్యక్రమంలో.(ఏ ఐ టి యు సి). మండల కార్యదర్శి బెజవాడ రాము. సిపిఐ మండల కార్యదర్శి. సుంకిపాక ధర్మ. ( ఏ ఐటియుసి) బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. వేల్పుల మల్లికార్జున్. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం డి యూసఫ్. రాజు.కోకిలంపాటి వెంకటేశ్వరరావు.నడ్డి సత్యనారాయణ. మాధవరావు. కోటి. తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పై తీర్పు స్వాగతిస్తూ పాలాభిషేకం.

**ధర్మారం.ఆగస్టు.1.మన సాక్షి ప్రతినిధి .**

ఏ బి సి డి ల వర్గీకరణ కోసం గత మూడు .శతాబ్దాలుగా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు వెలువడించిందని. మాజీ ఎంపీటీసీలు కాంపల్లి చంద్రశేఖర్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ. బొల్లి స్వామి తెలిపారు, మాదిగ మాదిగ ఉప కులాలకు విద్యా ఉద్యోగ రంగాలలో జరుగుతున్న అన్యాయాలపై మందకృష్ణ నేతృత్వంలో. అనేక పోరాటాలు జరిగాయని, ఈ పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు మరణించారని తెలిపారు, గురువారం రోజున చీఫ్ జస్టిస్ చీఫ్ చంద్రు చూడ్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీలో మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగ రంగాలలో. ఏ బి సి డి ల వర్గీకరణ కల్పించుటకు ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం పట్ల గురువారం రోజున .ధర్మారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలిలో సంబరాలు జరుపుకున్నాము, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి , మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ అతి త్వరలో వర్గీకరణకు అమలు కు తీర్మానం చేసి ఆమోదిస్తామని చెప్పడం. పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాంపల్లి చంద్రశేఖర్, బొల్లి స్వామి, సుంచు మల్లేశం,పేరుక బానేష్, బొల్లి నందయ్య, కాంపల్లి రాజేశం, కాంపల్లి రాజయ్య, మోకినపల్లి రాజమ్మ, కాంపల్లి అపర్ణ, కాంపల్లి పోచయ్య, ఇంజపూరి బాపు, ఎల్తూరి రాజు, దూడ రాజలింగు, కుల్లగొల్ల లింగమూర్తి, ఎల్లయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ పోరాటంతోనే వర్గీకరణ సాధ్యమైంది

**మంగపేట ఆగస్టు 1, మన సాక్షి ప్రతినిధి**




మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్) ద్వారా పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మంగపేట ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ పేర్కొన్నారు. గురువారం మంగపేట మండల కేంద్రంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ పై తీర్పు ఇవ్వడంతో బాణాసంచా పేల్చి సంబరాలు జరిపారు. మాదిగ జాతి కొరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి అనేక కేసులను ఎదుర్కొని మాదిగ జాతి బతుకులు మారాలని అకుంఠిత దీక్షతో దశాబ్దాల కాలంగా మాదిగల ఐక్యం చేస్తూ మాదిగ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన పోరాట యోధుడని పేర్కొన్నారు. తన జీవితాన్ని మాదిగ ఉద్యమానికి అంకితం చేసి వర్గీకరణ సాధించేవరకు తన పోరాటాన్ని కొనసాగించి వర్గీకరణ సాధనకు కృష్ణ మాదిగ దిక్సూచి అయినారని తెలిపారు. ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు మాదిగ జాతి అంతా హర్షం వ్యక్తం చేసిందని మాదిగ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఉద్యమ నమస్కారాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపెల్లి మల్లేష్, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు వారోత్సవాలు ప్రారంభం

**రామసముద్రం,ఆగస్ట్ 01,మన సాక్షి:**



మండలంలో ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని సీడీపిఓ సుజాత, సూపర్ వైజర్ చంద్రకాంతమ్మ తెలిపారు. వారు మాట్లాడుతూ తల్లి పాలు వారోత్సవాలు పలు అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం జరిగింది . తల్లిపాలు ప్రాముఖ్యత గురించి గర్భవతులు బాలింతలు తల్లులందరికీ వివరించడం జరుగుతుందని .తల్లిపాలు తల్లి గర్భంగా ఉన్నప్పటి నుంచి తల్లి గర్భంగా ఉన్నప్పటి నుండి ఆమె నమోదు చేసుకోవడం జరుగుతుందని. అంగన్వాడీలో డెలివరీ వెంటనే తల్లిపాలు పట్టించాలి బిడ్డకి మొదటి టీకా తల్లిపాలు ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అనేది ఎక్కువగా ఉంటుంది. బిడ్డకి ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఈ పాలు తాపడం వల్ల ఆరు నెలలు కేవలం బిడ్డకి తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఆరు నెలల నిండిన తర్వాత తల్లిపాలుతోపాటు అదనపు ఆహారాన్ని ఇవ్వాలి పరిశుభ్రతను కూడా పాటించాలి ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుండి తల్లిపాలు ప్రాముఖ్యత అందరికీ వివరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీడీ పిఓ సుజాత, సూపర్ వైజర్ చంద్రకాంతమ్మ అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమానికి నిలువెత్తు నిదర్శనం ఎస్సీల వర్గీకరణ

**నడిగూడెం,ఆగష్టు 01,మన సాక్షి :**



ఉద్యమానికి నిలువెత్తు నిదర్శనమే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అని ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మోష మాదిగ అన్నారు. ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ సమంజసమే అని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్, ఎం ఎస్ సి వివిధ పార్టీల చెందిన మాదిగ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని ఈ విజయం మాదిగల విజయమన్నారు. ఈ విజయాన్ని వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు అంకితమన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని మాదిగ జాతిని ఏకతాటిపై ఉంచి వర్గీకరణ సాధించేందుకు పోరాడి వర్గీకరణ సాధించి మాదిగ జాతిని గెలిపించిన మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును మాల సోదరులు గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఇ ఎఫ్, ఎంఎస్ఎఫ్, నాయకులు ప్రకాష్, నవీన్ కుమార్ మాదిగ పాతకోట్ల శ్రీనివాస్, నాగేశ్వరావు, సుధీర్, నాగార్జున్, సతీష్, విహెచ్పిఎస్ గురవయ్య, శ్యామ్ విజయ్ సుమంత్ సందీప్ రాజా వంశీ నాని నికిత్ రాహుల్ వంశీ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

### - ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్

**నడిగూడెం,ఆగష్టు 01,మన సాక్షి :**



అధికారులందరూ తమ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు. గురువారం మండలంలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ధరణిలో సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో గల రైతువేదికను పరిశీలించి రైతుల రుణమాఫీ పై ఆరా తీశారు. రైతు బీమాగూర్చి ఏఈఓ పిచ్చయ్య దగ్గర వివరాల అడిగి తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా రైతులకు రైతు బీమా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలపై నిఘా ఉండాలని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ వైద్యశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, సంపద వనాలను పరిశీలించి నిర్వాణపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు

**నడిగూడెం,ఆగష్టు 01,మన సాక్షి :**



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెంలో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు ఉపయోగించుకొని దీనిని బట్టి పాఠశాలలో బోధన చేయాలని కోరారు మండలం నోడల్ ఆఫీసర్ బి ఉపేందర్ రావు మాట్లాడుతూ అన్ని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చేలాగున ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సమావేశాల కార్యదర్శి ఎన్ మల్లయ్య, సబ్జెక్ట్ అర్పిలు చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సురేష్ ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్, పద్మ, శ్రీనివాస్, గోపిరెడ్డి, గోపయ్య ఉపాధ్యాయులు ఎం.కరుణ,స్వరూప, సుజాత, నరేష్, జ్యోతి, రవీందర్, మీరా సాహెబ్ సి ఆర్ పి లు గురుస్వామి, నందిగామ రామారావు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

### మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 1. మన సాక్షి.**



నల్గొండ జిల్లాలో మాదకద్రవ్యాలు ఏ రూపంలో ఉన్న నియంత్రించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా మాదక ద్రవ్యాల నియంత్రణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి నార్కో కో- ఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్ కార్డ్ ) (మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికీ , పోలీసు తో పాటు, ఇతర సంబంధిత శాఖలన్నీ సంపూర్ణ సహకారం అందించినప్పుడే పూర్తిస్థాయిలో మాదక ద్రవ్యాలను నియంత్రించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో గంజాయి ఎక్కువగా ఉన్న దృష్ట్యా ముందుగా గంజాయి పై ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. గాంజాయి ఒక సామాజిక దురాచారం లా తయారైందని, దీనిని పూర్తిస్థాయిలో తుడిచిపెడితేనే సమాజం బాగుపడుతుందని, ఇందుకు కావాల్సిన అన్ని చర్యలను ప్రతి శాఖ తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల్లో గంజాయి వంటి
మత్తు పదార్థాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా వచ్చేవారం ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో" గంజాయి వ్యతిరేక వారోత్సవం" నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. "గంజాయి వ్యతిరేక వారోత్సవం" భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు,పోస్టర్లు, హోర్డింగులు, ఏర్పాటు చేయాలని, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు,సినిమా థియేటర్లు,స్థానిక కేబుల్ చానల్లలో గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలు, ప్రత్యేకించి గంజాయి వినియోగం ,రవాణా ఎక్కువగా ఉందని, జాతీయ రహదారి నిడివి సుమారు 70 కిలోమీటర్లు ఉండడం,గంజాయి రవాణాకు అనుకూలంగా ఉన్నందున గంజాయి రవాణా జరుగుతున్నదని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ, దేవరకొండ ఆర్ డి ఓ లు రవి, శ్రీరాములు, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డిఈఓ బిక్షపతి, డిఐఈఓ దశ్రు నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హుస్సేన్ బాబు, అటవీ, పోలీస్, రెవెన్యూ అధికారులు, మండలాల తహసిల్దారులు హాజరయ్యారు.

## భూ తగాదాలతో పరస్పర దాడులు...!

### పలువురికి తీవ్ర గాయాలు

### 14 మంది పై కేసు నమోదు

**నల్లగొండ,ఆగష్టు 01,మన సాక్షి:**




గత కొన్ని సంవత్సరాలుగా నివురుగప్పిన నీరుల ఉన్న భూ తగదా ఒక్కసారిగా భగ్గుమంది. భూ పంపకంలో తేడాలు వచ్చాయని కొన్ని సంవత్సరాలుగా పంచాయతీలు పెట్టుకుని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. అయిన పంచాయతీ తెగతెంపులు కాకపోవడంతో చేసేది లేక నలుగురు అన్నదమ్ముల్లో ముగ్గురి కుటుంబీలు మరోక కుటుంబంపై కర్రలు, ట్రాక్టర్ రాడ్డులతో విచక్షణ రహితంగా దాడీ చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈసంఘటనలో సుమారు నలుగురకి వ్యక్తులకు తీవ్ర గాయాలుకాగా మరికొంత మందికి స్వల్పగాయాలు అయ్యాయి. వీరంతా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఇరువురి ఫిర్యాదుల మేరకు నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు ఇరువర్గాలకు చెందిన 14 మందిపై కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ మండలంలోని నర్సింగ్ భట్ల గ్రామానికి చెందిన కారింగు వీరయ్యకు గ్రామంలోని 64,65,66,68 సర్వే నెంబర్లల్లో సుమారు 56.14 ఎకరాల భూమి ఉంది. ఇతనికి ఎల్లయ్య, రామయ్య, మారయ్య, పిచ్చయ్య అనే నలుగురు కుమారులు ఉన్నారు. అప్పట్లో వీరు అన్నదమ్ములు అంతా గోలుసుతోకాకుండా తాళ్లలో కొలతల ప్రకారం భూపంపకాలు చేసుకున్నారు. ఇందులో కొంత వీరందరికి సమభాగాలు కాకుండా ఇసుకవాగు ఉండడంతోపాటు భూముల స్వరుపాలను బట్టి ఎచ్చుతగ్గులుగా పంపకం చేశారు. ఈ పంపకంలో ఎల్లయ్యకు 13 ఎకరాలు, మారయ్యకు 13.30 ఎకరాలు, పిచ్చయ్యకు 14.10 ఎకరాలు రామయ్యకు 15.20 గుంటల భూమి పంపకంలో వచ్చింది. ఆదే పంపకాన్ని గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారు. కాలక్రమేణ అట్టి భూములు కూడా సారంతంగా కావడం, బాటలు, కాలువలు సక్రమంగా లేకపోవడంతో నలుగురు అన్నదమ్ములు వారి కుటుంబాల సభ్యుల ఇటీవల సమాన బాగాలు చేసుకోవాలని పంచాయతీ నిర్వహించారు. ఇందులో రామయ్య కుటుంబీకులు మినహా మిగత వారంతా ఒకటాటిపైకి రావడంతో అందరూ 13.30 ఎకరాల భూమిని సమానంగా పంచుకున్నారు. రామయ్య భాగంలో 15.20 (ఆదనంగా 1.20 ఎకరాలు) ఎకరాల భూమి ఉంది. ఇందులో కొంత భూమి సేద్యానికి పనికిరాకుండా ఉండడంతో దాన్ని మినహాయించి మిగతా భూమిని సమానంగా పంపకాలు చేయాలని పంచాయతీ పెట్టడంతో అన్నదమ్ముల కొడుకుల మధ్య భూతగలకు దారి తీసింది. రామయ్య ఇటీవల మరణించగా ఆయన పేరున ఉన్న 15.20 ఎకరాల భూమిని తన కొడుకులు బిక్షం, సైదులుకు సమాభాగాలుగా పంచుకున్నారు. దీంతో మిగతా కుటుంబీకులు కూడా పంచాయతీ నిర్వహించారు. దీనికి వారు గతంలో జరిగిన పంపకంలో కొంత స్వేద్యంకాని భూమి ఇవ్వడంతో మేము తీవ్రంగా నష్టపోయామని అంతే భాగంలో ఉంటామని చెప్పారు. ఈ పంచాయతీ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో పెద్ద మనుషుల సమక్ష్యంలో పలుమార్లు పంచాయతీ నిర్వహించారు. అక్కడ పంచాయతీ పరిష్కారం కాకపోవడంతో పోలీస్ స్టేషన్కు కూడా వెళ్లారు. అక్కడ కూడా ఏకాభిప్రాయం రాకపోవడంతో కోర్టుకు వెళ్లాలని పోలీసులు సూచనలు చేశారు. ఈక్రమంలో బుధవారం రోజున రామయ్య కుమారులు సైదులు, బిక్షంలు నాటు వేశారు. ఇది తెలిసిన మిగతా కుటుంబీకులు ఆదేరాత్రి వెళ్లి పంచాయతీలో ఉన్న ఎకరం 20 గుంటల భూమిని ట్రాక్టర్లతో దున్ని చెడగోట్టారు. ఈ విషయం తెలిసిన సైదులు, బిక్షం కుటుంబీకులు గురువారం రోజున అక్కడికి వెళ్లడంతో వారి మధ్య గొడవ జరుగగా వెంటనే కర్రలు, ట్రాక్టర్ల రాడ్లు తీసుకుని వచ్చి సైదులు, బిక్షం కుటుంబ సభ్యులపై విచక్షణరహితంగా దాడి చేశారు. అడ్డువచ్చిన మహిళలపై కూడా దాడి చేశారు. ఇరువురు వర్గాలు కూడా బాడి చేసుకోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చుట్టుపక్కల వాళ్లు వచ్చి వారిని విడిపించగా గాయలైన వారిని అసుపత్రికి తరలించారు. ఇరువర్గాల వారు ఫిర్యాదు చేయడంతో 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.



## సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం

**నారాయణపేటటౌన్, ఆగస్టు01మనసాక్షి :-**

ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు చేసిన 30 ఏళ్ల పోరాటం ఫలించడంతో నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కారెప్ప అలియాస్ కళ్యాణ్ మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం గురువారం తీర్పునివ్వడంతో రాష్ట్రంలో మాదిగలకు న్యాయం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమలో భాగంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి, గౌరవించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాన్ని అందించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉప కులాల ప్రజలను ఏకం చేసి,ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి, అలుపెరుగని పోరాటం చేసి,సుప్రీంకోర్టు ద్వారా న్యాయ ఫలితాన్ని అందించిన మందకృష్ణ మాదిగ కు రుణపడి ఉంటానని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా వీరమరణం పొందిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ,ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గౌరవించి,ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘం, వివిధ ప్రజా సంఘాల నాయకులకు మద్దతుగా పాల్గొని అండగా నిలిచిన రాజకీయ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా నాయకులు అచ్చంపేట చిట్టిగౌరి వెంకటయ్య మాదిగ,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ మాదిగ,ఎస్సీ మోచ్చా రాష్ట్ర కార్యదర్శి విజయ కుమార్.సీనియర్ నాయకులుఅశప్ప మాదిగ,ఎస్సీ మొచ్చా జిల్లా అధ్యక్షులు బి.కృష్ణ,అంబేద్కర్ జాతర కమిటీ మెంబర్ ఈశ్వరమ్మ,బిల్డర్ వెంకట్రములు, పట్టణ అధ్యక్షుడు అధ్యక్షులు. ఆనంద్ మాదిగ. లక్ష్మణ్ లింగన్నతదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలి

### - పెయింటింగ్ కార్మికుల సమావేశంలో డబ్బికార్

**మిర్యాలగూడ టౌన్,జూలై 01, మన సాక్షి:**



కార్మికుల ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయింటింగ్ కార్మికులు నిత్యం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే సమయంలో అనేక ప్రమాదాలు జరిగి కుటుంబాలు వీధిన పడ్డాయని అనేక మంది కార్మికులు చనిపోతే వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ప్రజలు ఎదుర్కొంటున్నారని చెప్పారు అలాంటి పెయింటింగ్ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంఘం ఎప్పుడు ముందుతుందన్నారు. కార్మికులు ఆపదలో ఉంటే ఆదుకునేందుకు సంఘం సభ్యులు సిద్ధంగా ఉండాలని కోరారు. తోటి కార్మికుల కష్టసుఖాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలని కోరారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో సభ్యత్వం తీసుకొని గుర్తింపు కార్డు పొందాలన్నారు. సంక్షేమ బోర్డు కార్డు ఉంటే అనేక సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్మికుల తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల ఒకటో తేదీన కార్మికుల సమావేశం అయి ఎదురైన సమస్యలను చర్చించుకొని పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో సంగం బలోపేతంకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సిఐటియు నాయకులు భవాండ్ల పాండు, ముత్యాల లక్ష్మీనారాయణ, బీఎం నాయుడు, యూనియన్ అధ్యక్షులు మంద రాజు, ప్రధాన కార్యదర్శి సైదులు నాయక్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, అజహర్, సోములు, యాదగిరి రాజు, బుజ్జి బాబు, పల్లె వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మంద బలంతో కాంగ్రెస్ దురహంకారం..!

## అసెంబ్లీ సాక్షిగా మహిళా శాసనసభ్యులను అవమానించిన సీఎం

## బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్

## మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 01, మన సాక్షి:**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మంద బలంతో దురహంకారానికి పాల్పడుతోందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా శాసన సభ్యులను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. దీనిలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు, మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో భాస్కర్ రావు పాల్గొని మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను భాస్కర్ రావు ఖండించారు. నిండు సభలో ఆడబిడ్డలకు అవమానించిన రేవంత్ రెడ్డి అన్ఫిట్ సీఎం అని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు ఎంతో హుందాగా కొనసాగాయని గుర్తు చేశారు. సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి గర్హనీయమని భాస్కర్ రావు విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్ష హోదాలో ఉన్న తాము డిమాండ్ చేయడం తప్పా? అని భాస్కర్ రావు ప్రశ్నించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు విస్మరించారని భాస్కర్ రావు దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్ర సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం,స్థానం ఉన్నదన్న కనీస సోయి లేకుండా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, జిల్లా బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ఎండీ షెహనాజ్ బేగం, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, మహిళా కౌన్సిలర్లు కుర్రా చైతన్య, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, పట్టణ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, కార్యదర్శి పెండ్యం పద్మ, కోదాటి రమా, సీనియర్ నాయకులు సందేశీ ఆంజనేయ రాజు, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, పల్నాటి జానకి రెడ్డి, రమావత్ చంటి, మాలవత్ రవీందర్ నాయక్, నరేష్, రామకృష్ణ, ఫయాజ్, గుర్రాల శ్రీకాంత్, నల్లంతుల నాగభూషణం, రాంబాబు, లావూరి శ్రీను నాయక్, ధనావత్ శంకర్ నాయక్, బచ్చు సాయన్న, దుర్గా ప్రసాద్, బీఆర్ఎస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 4న రౌండ్ టేబుల్ సమావేశం

**మిర్యాలగూడ టౌన్,జూలై 01, మన సాక్షి:**



ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల వ్యవహార శైలి,విద్యార్థుల తల్లిదండ్రుల పట్టింపులేనితనం ఉపాధ్యాయుల భాధ్యత అనే అంశంపై బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4న ఆదివారం ఉదయం 10గంటలకు మిర్యాలగూడలోని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనం ఎన్ఎస్పి క్యాంప్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల సంఘం నాయకులు మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యారి సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మేధావులు,ఉపాద్యాయ సంఘాల నాయకులు, విద్యావేత్తలు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం నాయకులు,కుల సంఘాల నాయకులతో చర్చించనున్నట్లు తెలిపారు.ఇటీవల జరుగుతున్న సంఘటనలతో ఉపాద్యాయవర్గాల్లో ఆందోళనలు వ్యక్తం అవుతుండడంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నలగొండ,ఆగస్టు 01,మన సాక్షి:**



అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా శాసనసభ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు చేసిన వ్యాఖ్యల పై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు..గురువారం నల్లగొండజల్లా కేంద్రం లోని నాగార్జున కళాశాల వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం... ముందు నల్లగొండ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చెపట్టారు.ముఖ్యమంత్రి, మంత్రులు తెలుగు మహిళల కు, మహిళా ఎమ్మెల్యేలు లకు క్షమాపణలు చెప్పాలని, మహిళలను కించపరిచేవిదంగా ఉన్న వారి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని...డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు నల్ల బ్యానర్ తో నిరసన వ్యక్తం చేసారు .అనంతరం ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మాజీ ఆర్వో.. మాలే శరణ్య రెడ్డి,కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్రావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నల్గొండ,కనగల్ మండల పార్టీ అధ్యక్షులు.. దేప వెంకట్ రెడ్డి అయిత గోని యాదయ్య,కౌన్సిలర్.. మారగొని గణేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ జమాల్ ఖాద్రి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, రంజిత్... జిల్లా రైతుబంధు కమిటీ మాజీ సభ్యులు వనపర్తి జ్యోతి నల్గొండ మహిళా అధ్యక్షురాలు కొప్పోలు విమలమ్మ, మెరుగు గోపి,బడుపుల శంకర్, కడారి కృష్ణయ్య,గంజి రాజేందర్, వీరమల్ల భాస్కర్, షబ్బీర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, కంకణాల వెంకట్ రెడ్డి, వివేక్ రెడ్డి, బొజ్జ వెంకన్న, వజ్జ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, రుద్రాక్ష వెంకన్న,పుట్ట కోటయ్య, బొజ్జశ్రీను శ్రీను మున్నా,ముద్సర్, బషీర్,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**సూర్యాపేట,ఆగస్టు 01,మన సాక్షి:**




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు బేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కించపరచడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ప్రతిష్టను కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా వెనుక ఉన్న మహిళలే నీ వెనకాల ఉన్నారు వారిని నమ్మితే జూబ్లీహిల్స్ బస్టాండ్ లో అడుకోవాలని అనడం సరికాదన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని అవమానపరచడంతో తెలంగాణ మహిళ లోకం పై ముఖ్యమంత్రి కి ఉన్న వివక్షత బయటపడిందన్నారు. మహిళలకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మహిళలపై విచక్షణ రహితంగా వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. పదేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ అసెంబ్లీలో ఏ ఒక్క మహిళా నాయకురాలి పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీనే తెలంగాణ బలిదేవత అన్న చరిత్ర రేవంత్ రెడ్డిది అన్నారు. మహిళలను కించపరచడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై మహిళల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు.

# ఇటుకులపహాడ్ గ్రామానికి బాడీ ఫ్రీజర్ అందజేత

**శాలిగౌరారం,ఆగస్ట్ 01,మన సాక్షి:**




శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన తండ్రి యంగలి అంజయ్య జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ బాడీ ఫ్రీజర్ ను గ్రామస్థులకు అందజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామం తో పాటు పరిసర గ్రామాల వారు ఎవరు మరణించిన ఉచితంగా బాడీ ఫ్రీజర్ ను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలం లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై హర్షం



**శాలిగౌరారం,ఆగస్ట్ 01,మన సాక్షి:**

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ శాలిగౌరారం మండలం లో ఎం ఆర్ పి ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శాలిగౌరారం అంబేత్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు కూరం లింగయ్య, చింత ధనుంజయ, బట్ట శ్రీనివాస్,కూరం వెంకన్న, సుల్తాన్ యల్లయ్య,బట్ట అనిల్,బాకీ వెంకన్న, బట్ట లక్ష్మీనారాయణ,గుండ్లపెల్లి సైదులు,బట్ట శివ బిక్షం,కడారి అంజయ్య, భూపతి అంజయ్య, నోముల జనార్ధన్,మాచర్ల శ్రీనివాస్ వేముల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**రామసముద్రం,ఆగస్టు 01,మన సాక్షి:**



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష అన్నారు.ఇందులో భాగంగా ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రోజే ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో పెన్షన్ పెంపు, అమలుకు మొదటి సంతకం చేసారని ఆయన గుర్తు చేశారు.మండలంలో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెంబకూరు, కాప్పల్లె, పెద్దకురప్పల్లె, రామసముద్రం పంచాయతీ లలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో మండల ప్రభుత్వ అధికారులతో రివ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పేదలకు ఇళ్ళు,కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, నిరుద్యోగులకు భృతి తదితర సంక్షేమ పథకాలు అమలు జరుగనున్నాయని ఇందుకు సంబంధించి అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించి ఫైళ్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులు,ప్రహరీ గోడ నిర్మించాలని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే ను కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వివాదాస్పద మైన వారపు సంత స్థలాన్ని పరిశీలించి సంత ఏర్పాటుకు త్వరలో నే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు,మదనపల్లి టౌన్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు విద్యా సాగర్,టిడిపి సీనియర్ నాయకుడు రాటకొండ మధుబాబు, కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, కృష్ణంరాజు, చిన్నా స్వామి, స్థానికం రాజేష్,మాజీ జెడ్పీటీసీ శివశంకర్, రైస్ మిల్ వెంకటరమణరెడ్డి బందెల శివప్ప,బోయ రమనప్ప, కోవాకృష్ణకుమార్,జైకుమార్,ఇంజంవెంకటరమణ, టేక్పల్లె రా%శీ%మూర్తి, నాగరాజ, శంకర, మూర్తి, రామకృష్ణ శివారెడ్డి, పెద్దిరెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, వేణుగోపాల్,మాట్లవారిపల్లె కిట్ట,డిష్ కృష్ణప్ప, శ్రీనివాసులు, చంద్రప్ప, బాలాజీ అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు సాగర్‌కు రాష్ట్ర మంత్రులు

## సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల సాగర్ డ్యాం పరిశీలన

**నాగార్జనసాగర్, ఆగస్టు,01, మన సాక్షి :**



నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు నాగార్జునసాగర్ ను సందర్శించనున్నారు.మొదట వీరు అసెంబ్లీ కార్యక్రమాలు ముగించుకొని తర్వాత బేగంపేట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.20 కి బుద్ధ వనానికి చేరుకుని ఆ తరువాత పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ లతో కలిసి 3.40 నిమిషాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వీటిని విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొంటారు, తరువాత 4.20 నిమిషాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ను సందర్శించి శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు ఇన్ ఫ్లో గా వస్తున్న వరద ప్రవాహాన్ని పరిశీలించనున్నారు. వెంటనే స్థానిక విజయ్ విహార్ అతిథిగృహం చేరుకొని అక్కడ అల్పాహారం సేవించి సాయంత్రం 5.30 నిమిషాలకు తిరిగి హైదరాబాద్ పయనమవుతారు.వీరి రాక నిమిత్తము పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు పోలీసు జాగిలాలతో, బాంబు స్క్వాడ్లతో హెలిపాడ్ పరిసర ప్రాంతాలను తనిఖీలు చేపట్టారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**దేవరకొండ,ఆగస్టు 01,మన సాక్షి :**



దేవరకొండ పట్టణంలోని ఐ బి నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి నికృష్టంగా మాట్లాడారు. ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు జరిగింది కాదు తెలంగాణ ఆడబిడ్డలు అందరి పట్ల జరిగిన అవమానం మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయం నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు కానీ కండకావరంతో ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారు.అసెంబ్లీలో మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానం ముఖ్యమంత్రి సిగ్గు బుద్ధి జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకో మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పాలి అని మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు డిమాండ్ చేశారు. మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలోని ఐ బి నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి,భారతమ్మ, మహిళలు పాల్గొన్నారు.



# గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# అల్లు అర్జున్ - శిల్పా రవి.. నిహారిక ఏం చెప్పిందంటే..

ఏపీలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అఖండ విజయాన్ని అందుకుంది. 100 శాతం స్ట్రైక్ రేట్ తో పోటీ చేసిన అన్ని స్థానాలలో జనసేన పార్టీ గెలుపొందింది. ఇదిలా ఉంటే ఎన్నికల ప్రచారం చివరి రోజున అల్లు అర్జున్ నంద్యాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డిని గెలిపించాలని క్యాంపైన్ చేశారు. ఆ క్యాంపైన్ జనసేన అభిమానులకి, మెగా ఫ్యాన్స్ కి కోపం తెప్పించింది.కావాలనే అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థి కోసం ప్రచారం చేశారనే విమర్శలు మొదలు పెట్టారు. ఈ వ్యవహారంపై సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ నడిచింది. ఎన్నికల




తర్వాతనాగబాబు పెట్టిన ఒక ట్వీట్ కూడా ఈ కాంట్రవర్సీని మరింత పైకి తీసుకెళ్లింది. ట్వీట్ చేసిన కొన్ని గంటల తర్వాత మరల దానిని డిలేట్ చేశారు. అయిన ఈ వివాదం మాత్రం ఆగలేదు.మెగా ఫ్యాన్స్, బన్నీ ఆర్మీ మధ్య సోషల్ మీడియాలో ఫైట్ నడుస్తూనే ఉంది. అల్లు అర్జున్ వైసీపీ తరుపున క్యాంపైన్ చేయడంతోమెగా హీరోల మధ్య దూరం పెరిగిందనే ప్రచారం తెరపైకి వచ్చింది. దీనిని కొద్దిరోజుల క్రితం బన్నీ వాస్ ఖండించారు. ఇదిలా ఉంటే తాజాగా నాగబాబు కూతురు నిహారిక ఓ ఇంటర్వ్యూలో ఈ వివాదంపై రియాక్ట్ అయ్యింది.

# విడుదలకు సిద్దంగా రెండు భారీ సినిమాలు

15న రానున్న డబుల్ ఇస్మార్, మిస్టర్ బచ్చన్

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ– డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయానికొస్తే.. పూరి–రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో




## రాజకీయాలకు దూరంగా ఉంటున్నా బడ్డీ ప్రమోషన్‌లో అలీ స్పష్టీకరణ

టాలీవుడ్‌లో కమెడియన్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకున్న వారిలో నటుడు అలీ ఒకరు. తన కామెడీ ద్వారా ప్రేక్షకులను నవ్వించి మెప్పించారు. అయితే ఈ నటుడు గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి వైసీపీలో చేరి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక రాజకీయాల్లో ఉన్నప్పుడే తన ప్రాణ స్నేహితుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీదా కూడా విమర్శలు గుప్పించాడు. అలీ వైసీపీలో చేరినందుకు ఒకసారి పవన్ కళ్యాణ్ అలీ గురించి ఘాటుగా విమర్శలు గుప్పించగా.. అలీ అంతకు మించి స్వయంకృషితో నేను పైకొచ్చాను తప్ప నీలా చిరంజీవి వేసిన బాటలో రాలేదంటూ కౌంటరిచ్చారు. దీంతో ఇద్దరి మధ్య దూరం పెరిగిపోతూ వచ్చింది. అయితే ఏపీ ఎలక్షన్స్‌లో వైసీపీ ఓడిపోయిన అనంతరం అలీ రాజకీయలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ముఖ్యంగా మళ్లీ తనకు నచ్చిన ఫీల్డ్‌లో సినిమాలు చేసుకుంటూ వెళు తున్నాడు. ఈ క్రమంలోనే ఆయన నటించిన బడ్డీ సినిమా విడుదలకు సిద్ధం అవుతుంది. అల్లు శీరిష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఆగష్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ ఈవెంట్‌లో శీరిష్‌తో పాటు అలీ పాల్గొన్నాడు. ప్రస్తుతం పాలిటిక్స్‌లో మీ పోజిషన్ ఏంటి అని అడుగగా.. అలీ సమాధానమిస్తూ.. నేను ఇప్పుడు ఏ పోజిషన్‌లో లేను.. ప్రస్తుతం రాజకీయల నుంచి చాలా






# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం

నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేసథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వాస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ

# సామజవరగమన బ్యూటీ.. ఎంత అందంగా ఉందో..

గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి.. కడుపుబ్బా నవ్వించి సూపర్ హిట్ అయిన సామజవరగమన మూవీ హీరోయిన్ గుర్తుందా? అదేనండీ రెబా మోనిక జాన్. ఆ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ముద్దుగుమ్మ.. తన అందం, అభినయంతో అలరించింది. తెలుగులో స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇప్పుడు ఇక్కడ వరుస అవకాశాలు అందుకుంటోంది అమ్మడు. ప్రస్తుతం సామజవరగమన హీరో శ్రీవిష్ణుతో మరో సినిమా కూడా చేస్తోంది.లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడు అయిన హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే చివరి దశలో ఉంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు మరో రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది రెబా మోనికా జాన్. బెంగళూరులోని మలయాళ ఫ్యామిలీకి చెందిన బ్యూటీ.. క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది. ఆ తర్వాత మోడల్ గా కొంత కాలం రానించింది. పలు బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ పాపులర్ అయింది. అయితే సినిమాల్లోకి వచ్చే ముందు ధాత్రి హెయిర్ ఆయిల్ వంటి పలు యాడ్స్ లో నటించింది. 2016లో జాకోబింటె స్వర్గరాజ్యం మలయాళం ఫ్యామిలీ డ్రామా మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. రత్నన్ ప్రపంచం చిత్రంతో కన్నడలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది. అలా తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు తెలుగులో కూడా మెల్లగా బిజీ అవుతోంది రెబా మోనిక జాన్.అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోంది రెబా. ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ కోసం పిక్స్ షేర్ చేస్తుంటోంది. వెకేషన్స్ కు వెళ్తూ అక్కడి పిక్స్ ను పోస్ట్ చేస్తుంటోంది. పొట్టి బట్టలతో పాటు చీరల్లో అందాలు ఆరబోస్తుంటోంది. ఒక్కోసారి స్టైలిష్ లుక్స్ తో మెస్మరైజ్ చేస్తుంటోంది అమ్మడు. సామజవరగమన తర్వాత తెలుగులో కూడా భారీగా ఫాలోవర్స్ పెంచుకుంటోంది. తన లుక్స్ తో అట్రాక్ట్ చేస్తోంది. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది బ్యూటీ.పిక్ కలర్ మినీ స్కర్ట్ వేసుకుని రెబా.. నవ్వుతూ ఫుల్ హ్యాపీ మూడ్ లో కనిపించింది. ఓ రిసార్ట్ లో దిగిన పిక్స్ తో సందడి చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబా కొత్త పిక్స్ ఫుల్ వైరల్ అవుతున్నాయి. రెబా అందానికి ఫిదా అయ్యామని చెబుతున్నారు నెటిజన్లు. లైకులు కొడుతూ సందడి చేస్తున్నారు.




# రామాయణంలోకి అడుగు పెడుతున్న కునాల్

బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి వార్తలు సోషల్ మీడియాలో ఎన్నోసార్లు వైరల్ కాగా.. తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌లో మరో నటుడు భాగం కానున్నారనే వార్త తెగ షేర్ అవుతోంది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'రామాయణ'లో కీలకపాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ఆయనకు స్క్రీన్ టెస్ట్ కూడా నిర్వహించినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తన పాత్ర కోసం రిహార్సిల్స్ చేస్తున్నారని టాక్. అయితే, ఈ పాత్రకు సంబంధించిన వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచాలని భావిస్తోందట. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న 'విశ్వంభర'లోనూ కునాల్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన విలన్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. 'రామాయణ' విషయానికొస్తే.. చిత్రాన్ని రెండు భాగాలుగా తీయాలని మేకర్స్ భావిస్తున్నారు. 2025 డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనుకుంటున్నారు. దీని కోసం పన్నెండు భారీ సెట్లను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయోధ్య, మిథిలా నగరాలను తలపించేలా వాటిని తీర్చి దిద్దుతోందట మూవీ యూనిట్. 3డీ ఫార్మాట్‌లో, భారీ వ్యయంతో ముంబయిలో వీటిని రూపొందిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.